విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 9, సెప్టెంబరు 2025

కూటమి ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులకు అష్టకష్టాలు

- అధికార పార్టీ అండతో బ్లాక్ మార్కెట్‌కు యూరియా
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా కష్టాలు తీవ్రమైనాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి ఆరోపించారు. సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరు కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి తలారి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమానికి పాళ్యం నారాయణస్వామి హాజరై మాట్లాడుతూ అధికార పార్టీ అండతోనే డిస్ట్రిబ్యూటర్లే యూరియాను మార్కెట్‌కు తరలించి భారీ స్థాయిలో సొమ్ము చేసుకున్నారని అందుకు సహకరించిన అధికార యంత్రాంగాన్ని కఠినంగా శిక్షించాలని చేశారు. అదేవిధంగా గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో జిల్లా రైతాంగం నష్టపోయారని గత ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిని పెట్టుబడి కూడా తిరిగి రాలేదని ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలం చెందిందన్నారు. ఈ ఏడాది ప్రకృతి కరుణ లేదు.. ప్రభుత్వ సహకారం లేదు. ఫలితంగా రైతులు యూరియా కోసం రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని దీనంతటికీ ప్రధాన కారణం సరైన సమయంలో ఎరువులు సరఫరా చేయక పోవడమేనన్నారు. అధికారులు గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపామని అబద్ధం చెబుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు, సహాయ కార్యదర్శులు బి.రమణయ్య, కృష్ణుడు, రాష్ట్ర గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి వై.ఎల్.రామాంజనేయులు, బుక్కరాయ సముద్రం మండల సిపిఐ కార్యదర్శి బండి రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శులు రామాంజనేయులు, ఆనందు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.టి.రామాంజనేయులు పాల్గొన్నారు.

అయోమయంలో రైతాంగం

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: ఏ ముహూర్తంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి రైతాంగం పరిస్థితి అయోమయంగా మారిపోయిందని సిపిఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సిపిఐ పిలుపు మేరకు అనంతపురం ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ విత్తనం నుంచి ఎరువుల వరకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోందన్నారు. రైతులకు యూరియా అందించ లేని పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయం ప్రభుత్వ పెద్దలకు తెలియంది కాదని.. రాష్ట్రానికి చేరిన యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలింపులో ప్రధాన పాత్ర అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండ ఉందని ఆరోపించారు. కూటమి నాయకులు సిగ్గు లేకుండా మాది రైతు ప్రభుత్వం అని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమానికి అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి. నరేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి పూలకుంట వన్నారెడ్డి, మండల సిపిఐ సహాయ కార్యదర్శి దుర్గా ప్రసాదు, నాయకులు రెడ్డప్ప,శ్రీకాంత్, వెంకట్రాముడు, అక్కులప్ప, అజయ్, రాజు, నరసింహులు, నగేష్, అదేప్ప, కుళ్లాయప్ప, మహేష్, తిరుపాల నాయక్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బిచ్చగాళ్ళుగా చేస్తున్నారు..

విశాలాంధ్ర–గుంతకల్లు : రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిచ్చగాళ్లుగా చేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమం సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బి.గోవిందు ముందుగా గుంతకల్ డిప్యూటీ తాసిల్దార్ సుబ్బలక్ష్మికి వినతిపత్రం ఇచ్చారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించి యూరియాను బ్లాక్ మార్కెటు నాయకులు యథేచ్ఛగా తరలిస్తున్నా ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు,విజిలెన్స్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, ఈ వ్యవహారంలో కూటమి నేతలు ఉన్నారని మండిపడ్డారు. అలాగే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఎక్కడ ఇచ్చారంటూ ప్రశ్నించారు. అక్రమ నిల్వలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్ల బ్లాక్ మార్కెట్ దందాలకు పరోక్షంగా ప్రోత్సహిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. ఒకవైపు ఎరువులు కొరత, వరి పంట, మిరప, జొన్న, కంది, పత్తి, పెసలు, మినుములు ,మొక్కజొన్న, సజ్జలు రాగులు, అరటి, చీనా పొగాకు ధరలు గణనీయంగా పడిపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు, దాసరి శ్రీనివాసులు, గురుస్వామి, నాగరాజు, మధు బాబు, నాగార్జున, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు వినోద్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్, మధు, పాత గుంతకల్లు హమాలి యూనియన్ నాయకులు, మిల్లు హమాలి నాయకులు, ట్రాన్స్‌పోర్టు హమాలి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే

విశాలాంధ్ర–బొమ్మనహాల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, అన్నారు. సోమవారం బొమ్మనహాళ్ తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులకు సకాలంలో ఎరువులు అందించి ఆదుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల కోసం యూరియా కోసం రైతులు ప్రతిరోజు ఆయా గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం చుట్టూ, ఎరువుల దుకాణాలు చుట్టూ ప్రదర్శనలు చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని, ప్రైవేట్ వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తుండడం పురుగుల మందులు కొంటేనే యూరియా విక్రయిస్తామని నిబంధన విధిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోరారు. కార్యక్రమం లో సీపీఐ నాయకులు నరసింహులు, తేజ, రామాంజనేయులు, కృష్ణయ్య, నరసింహులు, మంజునాథ, మల్లయ్య, కృష్ణయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

రైతుల బాధ పట్టదా.. ?

విశాలాంధ్ర–నార్పల: కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని నార్పల మండల కార్యదర్శి గంగాధర్ అన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలని జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ ఏవో చిన్న వీరాంజనేయులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యకాసం పెద్ద పెద్దయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, నారాయణప్ప, సహాయక కార్యదర్శి సుధాకర్, సుందరమ్మ పాల్గొన్నారు.

యూరియా, విత్తనాలు ఇవ్వండి

విశాలాంధ్ర–శింగనమల: రైతులకు యూరియా, ఎరువులు, పురుగు మందులు, ప్రత్యామ్నాయ విత్తనాలు, రైతులకు అందుబాటులో ఉంచాలని శింగనమల తాసిల్దార్ కార్యాలయం దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ శేషారెడ్డికి, వ్యవసాయఅధికారి అన్వేష్ కుమార్ కీ వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ క్రాప్‌తో సంబంధములేకుండా ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఉపాధి హామీ పథకం, ద్వారా హెచ్ ఎల్‌సి కాలువల్లో కంపచెట్లు తొలగించి ఆయకట్టు వరకు నీటిని అందించాలన్నారు. ఫసల్ బీమా 77.49 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు చేనేత మధు, చికెన్ భాష, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, భయన్న, వ్యకాసం మండల కార్యదర్శి ఓబులపతి, నారప్ప, రామసుబ్బారెడ్డి, రవిరెడ్డి, నాగభయన్న, రామాంజినేయులు, నాగప్ప పాల్గొన్నారు.

సరిపడా యూరియా అందించాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: రైతులకు సరపడా యూరియా సరఫరా చేయాలని, అక్రమ నిల్వలు అరికట్టాలని ఉరవకొండ సిపిఐ పార్టీ తాలూకా సహాయ కార్యదర్శి బి.చెన్న రాయుడు విడపనకల్ తహసిల్దార్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డుకు రెండు బస్తాలే ఇవ్వడం, స్టాక్ లేదంటూ రైతులను వెనక్కి పంపుతుండడం తగదన్నారు. జిల్లాలో 2478 టన్నులు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ చెబుతున్నారని, అయితే ఫర్టిలైజర్ షాపు యాజమాన్యాలు మాత్రం పురుగుల మందులు కొంటేనే యూరియా అమ్ముతామని నిబంధన విధించడం అన్యాయం అన్నారు.

నిర్లక్ష్యం తగదు..

విశాలాంధ్ర–రాప్తాడు: ఎరువులను రైతులకు సక్రమంగా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర డిమాండ్ ఆరోపించారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం రాప్తాడులో ర్యాలీ చేసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎరువులు సరఫరా చేయకుండా అరకొరగా కేటాయిస్తూ రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. పంటసాగు కింద రూ.20000 కేటాయించాలన్నారు. దళారీల వ్యవస్థకు అడ్డుకట్టవేయకపోతే భవిష్యత్తులో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎం. చలపతి, సిపిఐ కాలనీ శాఖ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి విశ్రాంతి, రాప్తాడు గ్రామ శాఖ కార్యదర్శి రసూల్ లింగమయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర–శింగనమల: పుట్లూరు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులకు సకాలంలో ఎరువులు అందించి ఆదుకోవాలని సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారని అన్నారు. ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా అందించాలని, జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పెద్దిరాజు, పెద్దన్న, ఓబులపతి, సూరి, సోమశేఖర్ నాయుడు, డి.నారాయణ, ఎం, నారాయణ, రాజా, జయమ్మ, నాగలింగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర–యాడికి (పెద్దవడుగూరు): పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు పత్తి సాగు చేశారు. మండలంలో ఈక్రాప్ పూర్తిగా నమోదు కానందున ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్లో అరికట్టాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ ఉషారాణికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఐనాయకులు ఓబిరెడ్డి, రంగనాయకులు హుస్సేన్ పీరా, మల్లికార్జున, నాగేంద్ర, శంకర, రఘురామయ్య, నాగేంద్ర, సుధాకరగౌడు, రంగస్వామి, అల్లాబకాష్, రంగనాయకులు, నారాయణస్వామి, ఆదిరంగా రెడ్డి, ఆదినారాయణ, మధుసూదన్ రెడ్డి,పెద్దన్న పాల్గొన్నారు.

గోదాములపై దాడులు చేస్తాం

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్ : యూరియా, ఎరువులు బ్లాక్ మార్కెట్ ను అరికట్టకపోతే దళారుల గోడౌన్లపై రైతులతో కలిసి దాడులు నిర్వహిస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్,సహాయ కార్యదర్శి నరసింహులు హెచ్చరించారు. సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా రైతులకు యూరియా, ఎరువులు ప్రభుత్వం అందజేయానందుకు నిరసనగా సోమవారం తాసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన చేపట్టి తాసిల్దార్ భాస్కర్ కు నిబంధనలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కళ్యాణ దుర్గం బ్రహ్మసముద్రం మండల కార్యదర్శులు ఆంజనేయులు, నాగరాజు నాయక్, మండల సహాయ కార్యదర్శులు వెంకటేశులు, శ్రీనివాసులు నాయక్ పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర–యాడికి: రైతులకు ఎరువులు యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని, సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట యాడికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎరువులు యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అధికారులు అరికట్టి, రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి సిపిఐ నాయకులు నబి రసూల్, వెంకటస్వామి, జయ రాముడు పుట్లూరు నరసింహులు రామయ్య శివకృష్ణ పాల్గొన్నారు.

రైతన్నలు పడిగాపులు

విశాలాంధ్ర–రాయదుర్గం: రాయదుర్గం పట్టణంలోని ఎరువుల కోసం యూరియా కోసం రైతులు ప్రతిరోజు సొసైటీలు ఎరువుల దుకాణాలు చుట్టూ రైతులు ప్రదర్శనలు చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని సమస్య పరిష్కరించాలని సోమవారం రాయదుర్గం మండలం తాసిల్దార్‌కు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.రవి వినతిపత్రం సమర్పించారు. పట్టణ కార్యదర్శి ఎం రవి. నరసింహులు. దినకర్. ముస్తఫా. తేజ. బాలు. నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలతో తల్లడిల్లుతున్న ప్రజలు

- అపరిశుభ్రతతో విజృంభిస్తున్న దోమలు
- ఆసుపత్రులకు క్యూ కట్టిన ప్రజలు
- సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకుల వినతి

విశాలాంధ్ర–యాడికి: మండల కేంద్రంలోని 15వ వార్డు తో పాటు పలు కాలనీలలో అలముకొన్న సమస్యలను పరిష్కరించాలని, సిపిఐ నాయకులు సోమవారం పంచాయితీ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లాలోనే యాడికి అతిపెద్ద మేజర్ పంచాయతీలో గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక భాగంలో , పలు కాలనీలలో పందులు స్వైర విహారం చేస్తూ, కాలువలు అపరిశుభ్రతతో తాండవిస్తు దోమలు పెరగడం వల్ల మలేరియా, డెంగీ టైఫాయిడ్, వంటి విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఆస్పత్రులకు క్యూ కడుతున్నారని, కాలనీలలో పాములు తిరుగుతున్నాయని అందువలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రాత్రి సమయంలో పట్టణంలో వీధి కుక్కలు ప్రజలను కరుస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు, స్పందించి ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ నాయకులు నబి రసూల్, పుట్లూరు నరసింహులు, వెంకటస్వామి, రామయ్య,పామిశెట్టి జయరాముడు, బండారు చెన్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం సీపీఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

విశాలాంధ్ర–కణేకల్లు: ఇంటి స్తలాల కోసం సీపీఐ ఆధ్వర్యంలో కనేకల్ ఎమ్మార్వో కార్యాలయ వద్ద సోమవారం సిపిఐ మండల కార్యదర్శి ఎమ్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో రోడ్ షోలో వేలాది జనాల సమక్షంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణంలో 2 సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరుకు ఫైల్లో మొట్టమొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ మేరకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు పట్టాలు మంజూరు అయ్యేంతవరకు సిపిఐ వారి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి సంజీవప్ప, కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శి ముల్లా సర్మస్ వలి,ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జెట్టి దాదా పీర్,ఎస్ హెచ్ షఫీ,పట్టణ కార్యదర్శి అనిమేష్, దళిత హక్కుల పోరాట సమితి ఎస్సీ జన ర్ధన్, ఏఐటిసి మండల కార్యదర్శి ఎస్ జిలాన్, కనేకల్ శాఖ కార్యదర్శి పిహుసేన్,మాల్యం శాఖ కార్యదర్శి చందా హుస్సేన్, సహాయ కార్యదర్శి రమేష్, లక్ష్మణ్ ,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మండల కార్యదర్శి ఎస్ ఆబిదాబి, మండల సహాయ కార్యదర్శి ముల్లా సర్మాస్ బి.మండల అధ్యక్షురాలు పి హసీనా లబ్దిదారుల పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర–పామిడి: కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రసాయనిక ఎరువులను సక్రమంగా అందించడంలో విఫలమైందని మండల సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు కె.రహీం ప్రధాన కార్యదర్శి నాగరాజు పరిచారు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్)లో రైతుల ఎరువుల సమస్యలపై తహసిల్దార్ షర్మిలకు వినతిపత్రం అందించారు. వరి పంట సాగులో ఒకఎకరాకు 4 నుంచి 6 బస్తాల వరకు యూరియా అవసరం అలాంటిది ఒక బస్తా ఇవ్వడం హెూరాది ఘోరమని ఆవేదన వ్యక్తపరిచారు. కార్యక్రమంలో నాగరాజు ఓంకార్ చౌడప్ప ఇమామ్ రాముడు హబీబ్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు

గుత్తిలో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

కూడేరులో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

కనేకల్‌లో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

రైతులను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర–తాడిపత్రి : పట్టణంలోని తహసీల్దార్, వ్యవసాయ కార్యాలయాల వద్ద సోమవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ రైతుల సమస్యలపై తహసిల్దార్ సోమశేఖర్, ఏడిఏ రవికి వినతిపత్రం అందజేశారు. రైతాంగానికి ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలన్నారు. రైతులు ఆత్మహత్య వైపు మల్లుతున్నారు... రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, అబ్రహం, రత్తమయ్య మహిళా నాయకురాలు రామలక్ష్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రజకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర– తాడిపత్రి: రజకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, రజక వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షులు సాలవేముల సూరి ఆధ్వర్యంలో నిరసన చేశారు. శ్రీకాకుళం జిల్లా కొత్తవలసలో రజకులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చోట్ల రజకులపైన, రజక మహిళలపైన దాడులు, గ్రామ బహిష్కరణలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎస్సీ జాబితాలో చేరుస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు నాగేంద్ర, అబ్రహం, రత్తమయ్య, శివయ్య, రంగనాథ్ పాల్గొన్నారు.

ఏపీజీఎస్ ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు

విశాలాంధ్ర – అనంతపురం రూరల్ : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య (ఏపీజిఎస్) రాష్ట్ర సమావేశం శనివారం ధారయ్య అధ్యక్షతన విజయవాడ, దాసరి భవన్లో జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో అనంతపురం జిల్లాకు చెందిన వై.ఎల్ రామాంజినేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. విజయవాడలో జరిగిన సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన గిరిజన బిడ్డలను హతమార్చడం తగదన్నారు. 15న గిరిజన సమస్యలపై రాష్ట్రంలోని అన్ని కలెక్టరు కార్యాలయాల్లో అర్జీలు అందజేస్తున్నట్లు తెలిపారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073,	ఫోన్: 040-23755686/23745686 ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com వెబ్‌సైట్: : www.karnatakabank.com CIN: L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి **27.05.2025** తేదీన పేర్కొన్న చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులైన: **(1) శ్రీ అలం మల్లికార్జున తండ్రి శ్రీ వెంకట రామప్ప, (2) శ్రీమతి అలం పుష్ప భర్త శ్రీ అలం మల్లికార్జున**, అరువురి క్ర.సంలు (1) మరియు (2) ల చిరునామా: 1/48, ఓసి కాలనీ, కొండలవాడ, అనంతపూర్, నార్పాల (మం।), అనంతపూర్-515425, ఆంధ్రప్రదేశ్ వారిని నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తము రూ. **56,53,129.21** (రూపాయలు యాభై ఆరు లక్షల యాభై మూడు వేల నూట ఇరవై తొమ్మిది మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే) ఈ క్రింది విధంగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ. లలో)	వడ్డీ రేటు	వడ్డీతో లెక్కించిన తేదీ వరకు	వడ్డీతో కలుపుకోవలసిన తేదీ నుండి
TL A/c No. 0257001600070201	56,53,129.21	12.33%	31.03.2025	01.04.2025
మొత్తం	56,53,129.21			

సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కాని రుణగ్రహీత, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **8 సెప్టెంబర్, 2025**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలు, తనఖాదారులు, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత, తనఖాదారులు, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, అనంతపూర్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం రూ. **56,53,129.21 (రూపాయలు యాభై ఆరు లక్షల యాభై మూడు వేల నూట ఇరవై తొమ్మిది మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే)** ఈ క్రింది విధముగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీతో కలుపుకోవలసిన తేదీ నుండి
TL A/c No. 0257001600070201	56,53,129.21	01.04.2025
మొత్తం	56,53,129.21	

+ వ్యయాలు, బ్యాంకు యొక్క చార్జీకి లోబడియుండునని తెలియజేయడమైనది.
(సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది).

స్థిరాస్తి వివరాలు:
శ్రీ అలం మల్లికార్జున మరియు శ్రీమతి అలం పుష్పల కు చెందిన ఆస్తి. అనంతపురం ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి సంగనమల పరిధిలో, నార్పాల మం।।, కొండలవాడ గ్రామ పంచాయతీ ఏరియా వద్ద సర్వే నెం. 264/4లో మొత్తం 15.25 సెంట్ల విస్తీర్ణములో నిర్మించబడిన భవన డోర్ నెం. 1-122 ఆస్తి యావదాస్తి. ఆస్తి యొక్క సరిహద్దులు: **తూర్పు:** కార్యనిర్వాహకుల మిగిలిన భూమి అనగా ఎ. పుష్ప, **పడమర:** రామకృష్ణ యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం:** కార్యనిర్వాహకుల మిగిలిన భూమి అనగా ఎ. పుష్ప మరియు 30 అడుగుల రోడ్డు మరియు **దక్షిణం:** లక్ష్మీ నారాయణ యొక్క ఖాళీ స్థలం. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 14.675144 & 77.788768.**

ప్రదేశం: అనంతపురం, తేది: 08.09.2025
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

108 ద్వారా విలువైన ప్రాణాలు కాపాడండి

కలెక్టర్ టి.ఎస్. చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఫోన్ కాల్ అందగానే ఆలస్యం లేకుండా 108 సిబ్బంది రోగులకు సేవలు అందించి.. విలువైన ప్రాణాలను కాపాడాలని కలెక్టర్ టి.ఎస్. చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నూతన అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ (ఏ ఎల్ఎస్) 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. 108 అంబులెన్స్ లోపలికి వెళ్లి అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ పరికరాలను, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో ప్రస్తుతం 108 వాహనాలు 33 ఉన్నాయని, వీటి ద్వారా ప్రజలకు అత్యవసర వైద్యసేవలు నిరంతరంగా అందుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అందిస్తున్నారని తెలిపారు. ఈ అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ అత్యాధునిక పరికరాలతో సిద్ధంగా ఉండడం ద్వారా మరింతగా నాణ్యమైన ప్రాణరక్షణ సేవలు అందించగలదన్నారు. అంబులెన్స్‌లో వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్, సక్షన్ అపరేటర్, మల్టీ పారా మానిటర్, వాల్యూమ్ ఇన్ఫ్యూషన్ పంప్, సిరంజ్ ఇన్ఫ్యూషన్ పంప్ వంటి ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని.. అత్యవసర చికిత్సకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఫైరోజు బేగం, జిల్లా ఎన్టీఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీదేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూదన్, భవ్య హెల్త్ కేర్ లిమిటెడ్ పుట్టపర్తి డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ మహేష్, కదిరి డివిజన్ ఇన్‌చార్జి అబ్దుల్ హుస్సేన్ పాల్గొన్నారు.

పోషకాహార లోపాన్ని తగ్గిద్దాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పోషకాహార లోపాన్ని తగ్గించడం , సమాజంలో పోషకాహారంపై అవగాహనను పెంచడం ముఖ్యమని కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవం-2025 పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ్‌ను సమగ్రంగా చూడటం, ఆరోగ్యకరమైన ఆహారాలు, స్థూలకాయ నివారణ, పర్యావరణం, సమానత్వం సాధికారతపై దృష్టి సారిస్తుందని భావిస్తున్నామన్నారు. సెప్టెంబరు 12 నుంచి అక్టోబర్ 11 వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయనీ, పోషణ్ అభియాన్ కింద నిర్వహించబడే ఈ జాతీయ కార్యక్రమం, పోషకాహార లోపాన్ని తగ్గించడం ఉద్దేశమన్నారు.

కార్పొరేట్ స్కూలు కంటే ఎంజేపీ స్కూల్‌లకే డిమాండ్

స్మార్ట్ పే ఫోన్లను ప్రారంభించిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలతో జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల పోటాపడుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ఎంజేపీ స్కూళ్లకే డిమాండ్ ఎక్కువగా ఉందని వెల్లడించారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు, పెనుకొండలోని ఎంజేపీ స్కూల్లో స్మార్ట్ పే ఫోన్లను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులతో, కలిసి మంత్రి సవిత, సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న 110 ఎంజేపీ స్కూళ్లో 700ల వరకూ స్మార్ట్ పే ఫోన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఫోన్ల ద్వారా తమ తల్లిదండ్రులతో విద్యార్థులు రోజూ మాట్లాడుకునే అవకాశం కల్పించామన్నారు. ఒక్కో గురుకుల పాఠశాలలో ఆరు చొప్పున పే ఫోన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడా లంటే గురుకుల పాఠశాలల కొచ్చే విజిటర్లు, ఇతరులకు సెల్ ఫోన్లు అడిగే వారన్నారు. విద్యార్థులకు ఇపుడిక ఈ కష్టాలు ఉండబోవన్నారు.

క్రీడల అభివృద్ధికి సహకరిస్తాం

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి తామెప్పుడు సహకరిస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు స్థానిక క్రీడాకారులు, క్రీడా కోచ్ లతో కలిసి సోమవారం పట్టణంలోని రహదారి భవనాల శాఖ అతిథి భవనంలో కలిశారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. కదిరిలో ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సి.ఎస్.ఆర్. సహకారంతో త్వరలోనే శ్రీకారం చూడతామన్నారు. క్రీడలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గమని,. క్రీడా వేదికలను విస్తరించడంలో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ స్పోర్ట్స్ పట్ల విద్యార్థుల ఉత్సాహం చాలా అభినందనీయమన్నారు. క్రీడల పట్ల ఇక్కడ విద్యార్థులు చూపుతున్న మక్కువను చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. ఇండోర్ స్టేడియం ప్రతిపాదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అలాగే క్రీడాకారుల శారీరక దృఢత్వం కోసం ప్రతి విద్యార్థికి ప్రభుత్వం తరఫున ప్రొటీన్ ఆహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కదిరిలో క్రీడల ప్రోత్సాహానికి సహకారం ఇస్తానని హామీ ఇచ్చారు.

రైతులకు విద్యుత్ మీటర్లు పెడితే తొలగిస్తాం..

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రభుత్వం రైతుల బోరుబావుల వద్ద విద్యుత్ మీటర్లు రైతన్నల నుండి చార్జీలు వసూలు చేస్తే ఆ మీటర్లు వెంటనే తొలగిస్తామని సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తాసిల్దార్ సౌజన్య లక్ష్మికి వినతి అందజేశారు. సీనియర్ నాయకులు శివప్ప దాదా పీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను ఆదుకోవడంలో విఫలమైందని. సమయానికి అందించాల్సిన యూరియా కూడా అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అంతేకాకుండా సాగు రైతుకు 20, వేలు అందిస్తాం అన్నమాట నిలబెట్టుకోలేకపోయా రని. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు చేసిన సాయం న్యాయం ఏమీ లేదని మాటలతోనే రోజులు గడుస్తున్నాయన్నారు. వినతిపై స్పందించిన తహసిల్దార్ పూర్తిస్థాయిలో రైతులకు ఎరువుల అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి సహాయ కార్యదర్శి వెంకటేశప్ప జగదీష్ సిద్ధప్ప గోవిందప్ప బాబాజాన్ సాయి కిరణ్ నరసింహారెడ్డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి డిమాండ్ చేశాడు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే, అప్పటి సీఎం జగన్మోహరెడ్డి 14 వైద్య కళాశాలలకు శంకుస్థాపన చేశారని అన్నారు. రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించారన్నారు. జగన్ ప్రభుత్వం 107, 108 ఉత్తర్వుల్ని తీసుకువచ్చి నూతన మెడికల్ కళాశాలల్లో 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించి... బీ-కేటగిరీ రూ.12 లక్షలకు, సీ కేటగిరి రూ.25 లక్షలకు విక్రయించడం వల్ల అనేకమంది పేద ప్రతిభా విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాడు తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో జరిగిన యువగళం పాదయాత్రలో, తాము అధికారంలోకి వచ్చాక 107, 108, 100 రోజుల్లోనే రద్దు చేసి వైద్య కళాశాలలను నూరుశాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, అరవింద్, కిరణ్, యశ్వంత్, గణేష్, అజయ్, హర్ష, అరవింద్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరంలో 9వ తేదీన కేతిరెడ్డి కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలసి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం అన్నదాత పోరు కార్యక్రమం పోస్టరును మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైసీపీ నాయకులు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, ఎరువులను వెంటనే పంపిణీ చేయాలనిఇ, ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-ధర్మవరం: రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. సోమవారం పట్టణంలని ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డీఓ మహేషుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించి తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు,స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు రూ.20వేలు సాగుసాయం తక్షణం విడుదల చేయాలన్నారు 2013 భూ సేకరణ చట్టంలో రైతు వ్యతిరేక అంశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా,మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు తాజుద్దీన్, ఆదినారాయణ, మసూద్, బాబావలి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత నివారించండి

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో యూరియా కొరత నివారించాలని కోరుతూ సిపిఐ, సిపిఐ అనుబంధ సంస్థ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం తహశీల్దార్ రెడ్డిశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. యూరియా ప్రభుత్వం ధరకే అందించాలన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య ఎల్వి రమణ, సిద్దయ్య, ఖాదర్బాషా, బత్రేపల్లి వెంకటనారాయణ, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత తీర్చండి

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండలంలో యూరియా ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు సీజన్ మధ్యలో అవసరమైన ఎరువులు అందక పంటలు ఎండిపోవడానికి పరిస్థితి దారితీస్తోందని పేర్కొన్నారు.మండల తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతిపత్రం సమర్పించి జిల్లా నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పాలకులు విస్మరిస్తున్నారని వెంటనే యూరియా ఎరువును డిపోలు, రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల కోశాధికారి స్వామి రెడ్డి, చిన్న మల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరు సరికాదు..

విశాలాంధ్ర-మడకశిర : రైతులు సాగుచేసిన పంటలకు సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనియమని ఈసమస్యను సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ మడకశిర మండల డిప్యూటి తహసీల్దార్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కాటమయ్య, డిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మార్ హనుమంతు, సిపిఐ నాయకురాలు భాగ్యలక్ష్మి, నాయకులు నటరాజ్ వినతిపత్రం అందించారు, కాటమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ప్రతియేట అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకొంటున్నారని.. ప్రతి రైతుకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు, జిల్లాకు తగినంత యూరియను రైతులకు అందుబాటులో వుంచాలని, విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియ ఉపసంహరించుకోవాలని కోరారు.

ఎరువుల సమస్యపై ఆందోళన

విశాలాంధ్ర-బత్తలపల్లి: స్థానిక రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొలత, పంపిణీలో జరుగుతున్న అవకతవకలపై సిపిఐ, రైతు సంఘం నాయకులు సోమవారం పెద్ద ఎత్తున బత్తలపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ మరియు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మాట్లాడుతూ రైతులకు సరైన ధరలకు సరిపడా ఎరువులను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు ఓబులేష్, గోగుల చిన్న పెద్దన్న, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి శాఖ సత్యప్ప, బత్తల నాగభూషణ, సాకే నారాయణ, కే జయమ్మ, నరసింహులు, కేశవరెడ్డి, పి నరసింహులు, ఎం నారాయణమ్మ, ఏం.ప్రభావతి, పుల్లమ్మ పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో విఫలం

విశాలాంధ్ర-అమడగూరు: రైతులకు సరిపడా ఎరువులు యూరియా, డిఏపి అందించాలని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ మండల నాయకులు రైతు సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రామనాథరెడ్డి కి అందజేశారు. సిపిఐ మండల నాయకులు రామాంజనేయులు, పకీరప్ప, శివన్నలు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనీయమన్నారు. పంట సాయం కింద 20 వేల రూపాయలు ఒకే విడుదల చేయాలన్నారు. రైతులకు బ్యాంకుల్లో రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సరిపడ యూరియా అందివ్వాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: రైతులకు సరిపడా ఎరువులు యూరియా డిఏపి అందించాలని సోమందేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఉప తాసిల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శిలు, ఎస్ చాంద్ భాషా, అంజనమ్మ, మండల కమిటీ సభ్యులు గంగరాజు, షీలా నారాయణస్వామి, బాబా జాన్, మహిళా సభ్యురాలు, నూర్జాన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలను నియంత్రించండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఖరీఫ్ సీజన్ పంటల సాగులో భాగంగా రైతుల డిమాండ్ దృష్ట్యా తక్షణమే మండలానికి తగినంత రసాయన ఎరువులను సరఫరా చేయాలని సిపిఐ పార్టీ మండల నాయకులు సోమవారం ముదిగుబ్బ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని తాసిల్దార్ నారాయణస్వామికి అందజేశారు, మండలంలో రైతులకు సరిపడా యూరియా స్టాక్ లేకపోవడంతో సకాలంలో యూరియా లభించగా వేరుశనగ, వరి, మొక్కజొన్న తదితర పంటలు సాగుచేసిన రైతన్నలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తూ ఒక బస్తా 270 రూ, లకు అమ్మాల్సి ఉండగా అందుకు భిన్నంగా 50 నుంచి రూ.100లు అదనంగా తీసుకొని విక్రయిస్తున్నారని ఆవేదన చెందారు, కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు ఈశ్వర్ నాయక్, తిప్పయ్యల తో పాటు స్థానిక నాయకులు గంగిరెడ్డిపల్లి నాయుడు, రాధాకృష్ణ, తుమ్మలచిన్నప్ప, ఆదెప్ప, మధు, శంకర, లింగుట్ల వెంకటరాముడు, వై.రమేష్, కొండయ్య, బత్తలపల్లి దండోరా నాయకులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

విచారణ చేయాలి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : ఫర్టిలైజర్ దుకాణాల్లో అధిక ధరలకుఎరువులు అమ్మకాలు చేస్తున్నారని, వ్యవసాయ అధికారులు విచారణ చేసి, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ శ్రీనివాసుల రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉపాధి కూలీల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పూల శ్రీనివాసులు, మండల కార్యదర్శి చలపతి నాయుడు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను పక్కదారి పట్టివ్వద్దు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన గోరంట్ల మండల పరిధిలో సకాలంలో ఎరువులు అందించాలని పక్కదావ పడుతున్న యూరియాను రైతులకు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు, రైతులకు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని, రైతు రుణాలు తక్షణమే మాఫీ చేయాలని 50 సంవత్సరాలు దాటిన రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తాసిల్దార్ మారుతి ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు, కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి, నార్సింపల్లి కృష్ణ ఆంజనేయులు, మనోహర, కమల్ భాష, సురేష్ బాబు, మహేష్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తనకల్లు: ప్రతి రైతుకు యూరియానందించి ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సిపిఐ రైతు సంఘంతో పాటు కౌలు రైతుల సంఘం సోమవారం తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు యూరియా అక్రమ రవాణాను ఆపాలని ఫర్టిలైజర్ షాపులలో నకిలీ ఎరువులు విత్తనాలను అధిక ధరలకు అమ్మడం అరికట్టాలన్నారు.ముఖ్యంగా మండలంలో జల సంజీవినిగా ఉన్న సీసీ ప్రాజెక్టుకు నీటిని నింపి ఆయ కట్టు రైతులతో పాటు దాదాపు రెండు మండలాల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని హంద్రీనీవా కాలువ నుండి సిజి ప్రాజెక్టుకు కాలువను పునరుద్ధరించాలన్నారు. తాసిల్దార్ షాబుద్దీన్ కు అందించారు కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కన్వీనర్ రెడ్డప్ప కౌలు రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ మురళి నాయుడు శంకర సుగుణమ్మ రవి రామకృష్ణ ఆనందు రవి నాయక్ బాలకృష్ణ గంగాధర రమణమూర్తి పాల్గొన్నారు.

యూరియా సమస్య తీర్చండి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని సోమవారం నిరసన చేపట్టారు. హిందూపురం సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి, కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించి, తగినంత యూరియా ఇవ్వాలని కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాబు, చౌలురు రవికుమార్, సమీవుల్లా చాంద్ బాషా, నాగేంద్ర, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత రానివ్వం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలానికి అవసరమైన యూరియాను సమకూర్చాలని సహకార సంఘం అధికారులకు సూచించారు. మండలంలోని రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఎన్‌డిఏ ప్రభుత్వం ముఖ్య లక్ష్యము అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన నిర్వహించే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయవంతానికి ప్రతి నాయకుడు, పార్టీ కార్యకర్తలు వార్డులు గ్రామాలలో ప్రజలను చైతన్యవంతులను చేసి సభకు జన సమీకరణ చేసి ఎలా తీయాలన్న అంశాలపై దిశా నిర్దేశం నిర్దేశించారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ పై వైసీపీ విష ప్రచారాలు చేస్తోందని వారు మండిపడ్డారు. గత ఐదేళ్లలో అధ్వానంగా ఉన్న రోడ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాగు చేశారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారెడ్డి, బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యామ్, సరితాల భాష, సరితాల దస్తగిరి, తోపుదుర్తి వెంకటరాముడు, బాలకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూపర్ సిక్స్ సూపర్‌హిట్ విజయోత్సవ సభ సన్నాహక కార్యక్రమంలో భాగంగా, ధర్మవరంలోని జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు పుష్ప కుశుమందికి స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కాసేపు మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల లో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.ఉదయ్ కిరణ్ (21) ఆగస్టు 28వ తేదీన ఎర్రగుంట మేదాపురం క్రాస్ వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తూ ప్రమాదానికి గురవ్వగా ధర్మవరం, కర్నూలు, బెంగళూరు ఆసుపత్రిల్లో చికిత్సల అనంతరం పరిస్థితి విషమించడంతో తిరుపతి ఆసుపత్రికి తరలించారు. దీంతో అక్కడ వైద్యం పొందుతూ ఈనెల 7వ తేదీ సాయంత్రం మృతి చెందాడు.

సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభకు కదలిరావాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణం, చిగిచెర్ల రోడ్డులోని శ్రీ పద్మావతి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి అన్ని సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com కర్నూలు, మంగళవారం 09, సెప్టెంబర్ 2025

పరిష్కార వేదిక.. అధికారులు కనిపించక..!

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలస్థాయిలో కేవలం నలుగురు అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఇందులో తహసిల్దార్ మునివేలు, ఎంఈఓ మల్లికార్జున, హెచ్ ఎల్ సి జేఈ అల్తాఫ్, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ అనీఫ్ , మాత్రమే ఉన్నారు. ఉదయం 11 గంటల్లోపు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో,హౌసింగ్ ఏఈ, వ్యవసాయ అధికారి, బుక్కులో సంతకాలు పెట్టి వెళ్లిపోయారు. సరిగ్గా 11 గంటలకు విద్యుత్ శాఖ అధికారి లక్ష్మారెడ్డి వచ్చి సంతకాలు పెట్టి వెళ్లిపోయారు. మిగతా శాఖఅధికారులు గై హజరు అయ్యారు. గత రెండు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులంతా హాజరయ్యారు. అప్పుడుఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హాజరు అయ్యారేమోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

నేత్రధానంపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆఖరిరోజు విశ్వ దీప సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని కదిరిగెట్ నుండి ప్రారంభమై శివానగర్ గీతా నగర్ తేరుబజార్,అంజిమాన్ సర్కిల్, కళజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్ కొత్తపేట, గాంధీనగర్, శాంతినగర్ ప్రాంతాలలో నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నేత్రదానంపై అవగాహన చేసుకుని నేత్రదానంలో భాగస్వాములై భారతదేశంలో అందత్వ నివారణకు ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. తరువాత ప్రభుత్వ ఆసుపత్రి నందు రిటైర్డ్ డాక్టర్ నరసింహులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరేటెండ్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ , డాక్టర్ మాధవి, డాక్టర్ విజయ, డాక్టర్ రాముడు , డాక్టర్ సత్యనిర్ధారణ్ సేవా సంఘం సభ్యుడు ఆఫ్టలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, రోటరీ క్లబ్ సభ్యులు నేత్రదానంపై వివరించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-గుత్తి: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గుత్తి శాఖ ఆధ్వర్యంలో తాలుకా అధ్యక్షుడు అబూబాకర్ అధ్యక్షతన, కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో సోమవారం పెన్షనర్స్ భవనంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉప ఖజానా అధికారి సురేష్ బాబు హాజరయ్యారు. విద్యా రంగానికి సేవలు అందించిన కొంతమంది ఉపాధ్యాయులను సన్మానించారు. సన్మానించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జె.జె. మనోరంజిత, సి.హెచ్.రూతూ, దుర్గమ్మ, గోవిందు, లక్ష్మీ నారాయణరెడ్డి వీరి సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువ కప్పి, పుష్పగుచ్చం అందించి సమాజ సేవకు ఉపయోగ పడాలని ఆయురా రోగ్యాలతో ఉండాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,ఉప ఖజానా అధికారి సురేష్ బాబు, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు , పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన గ్రంథాలయంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి పాటకుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంతర్జాతీయ అక్షరాస్యత ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. తదుపరి వారి చేత ప్రతిజ్ఞ కూడా చేయించారు. వివిధ రకాల పుస్తక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేసి, వివిధ అజెండాలతో కూడిన పుస్తకాలను విద్యార్థి విద్యార్థులకు చదివించడం, సంపూర్ణ అక్షరాస్యత ప్రాధాన్యతలో ప్రతి ఒక్కరికి అభ్యసన ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాము, నరసమ్మ, రమణ నాయక్, గంగాధర్, అధిక సంఖ్యలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు కూలీ సంఘం మండల కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘం అయిన రైతు కూలీ సంఘం నూతన మండల కమిటీని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రైతు కూలీ సంఘం గౌరవ అధ్యక్షులుగా చిన్నమట్ల గొంది శంకర, కార్యదర్శిగా శర్మాస్ వలి, సహాయ కార్యదర్శిగా సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులుగా ఆదిశేషయ్య, లక్ష్మీ రంగయ్య, శ్రీరాములు, పెద్దమనయ్య, రాజారాం, శ్రీనివాసులు, స్వరనాగప్ప, రవిశంకర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని ఉమా చేయకుండా నిరంతరం రైతు కూలీ సమస్యల పైన ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర నాగప్ప, దైవత్వం, దుబ్బన్న, నాగరాజు, నారప్ప, గంగాధర్, రవి, శేషయ్య, రామ్మోహన్, ఆదినారాయణ దాసరి ఆదినారాయణ, బోయ హరి, సూరి, లక్ష్మీ రంగయ్య, శ్రీరాములు, ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతో వికలాంగుడు ..పూర్తి పెన్షన్ ఇప్పించండి

విశాలాంధ్ర - పుట్టపర్తి: బుక్కపట్నం మండలం మదిరేబైలుతండాలో నివాసముంటున్న వేణు నాయక్(13) పుట్టుకతోనే వికలాంగుడు. పూర్తిగా బెడ్ రెస్ట్ లో ఉన్న అబ్బాయికి ప్రభుత్వం పింఛన్ రూ.15వేలు మంజూరు చేయాలని తల్లిదండ్రుల కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ వేణు నాయక్ పుట్టుకతోనే వికలాంగుడు. అబ్బాయికి 13ఏళ్ల వయస్సు, పూర్తిగా 100శాతం వికలత్వం ఉన్నా కూడా అధికారులు మాత్రం 70 శాతమే వికలత్వం ఉంది అని చూపి రూ.6వేలు మాత్రమే పింఛన్ అందిస్తున్నారన్నారు. వేణు నాయక్ తల్లిదండ్రులు శంకర్ నాయక్, సరస్వతి తమకు వేణు నాయక్‌తో పాటు మరో ఇద్దరు పిల్లలు ఉన్నారని వీరిని పోషించాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. వేణు నాయక్ పోషణ కోసం రూ.15వేలు పింఛన్ వచ్చేలా చూడాలని కోరారు. దీనికి తమ అబ్బాయి అర్హుడని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వేణు నాయక్ తల్లిదండ్రులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేణు నాయక్ తల్లిదండ్రులు కోరారు.

మంత్రి, ప్రభుత్వ చీఫ్ విప్‌లకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: సూపర్ సిక్స్‌సూపర్ హిట్ విజయోత్సవ సభ ఈ నెల 10 వ తేదీన అనంతపురంలో జరుగుతున్న సందర్భంగా మండల కూటమి కార్యకర్తల సమావేశం గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు, ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు, నిత్యశ్రీ జ్యూవెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ, వినుకొండ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మరియు అబ్జర్వర్ నరసింహారావు లను ఘనంగా పూలమాలు శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర,మామిడి కాయల హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ సృష్టికర్తా ..

నీవైనా నా మొర ఆలకింపుడు

విశాలాంధ్ర-పామిడి: పామిడిలో స్థిర నివాసి కాళ్లు చేతుల్లో చలనం లేక, మతిస్థిమితం లేక, మాటలు రాణి ఒక మూగ అభాగ్యురాలు ఆకు శిరీష మొర వర్ణనాతీతం, మూడు నెలల క్రితం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు స్వయంగా న్యాయం చేకూర్చమని, కాళ్లుచేతుల్లో చలనం లేక మతిస్థిమితం లేని మాటలు రాని మూగమ్మాయి ఆకు శిరీష 100శాతం వికలాంగురాలు పత్రంతో పాటు పథకంలోని రూ.15వేలు పెన్షన్ కు సంపూర్ణ అర్హురాలునని, తల్లిని కోల్పోయిన అభాగ్యురాలునని, తండ్రి ఆకు పెద్దన్న అన్నీ తానై నాకు సేవలు చేస్తున్నాడని,నేనొక దారిద్రరేఖకు దిగువునగల కుటుంబానికి చెందిన దానని, ప్రస్తుతం 4000 పెన్షన్ వస్తున్నదని ఆ డబ్బు నాకు మందులకు మాత్రలకు కూడా సరిపడడం లేదని దుక్కాశయం చెందింది. 15వేల రూపాయల ఫెంక్షన్ మంజూరు చేసి నన్ను నా కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రార్థిస్తూ వినతి పత్రం ఇచ్చానని, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరుగు ప్రతి గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చానని ఇంతవరకు ఎలాంటి స్పందన లేక పోవడంతో గత మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పామిడిలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రీవెన్సులో కూడా ఇచ్చానని అయినా స్పందన లేదని, కావున భారతరాజ్యాంగ నిర్మాత సృష్టికర్త అయిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం కావడంతో ఆయనే ప్రజల సమస్యల పరిష్కార వేదికగా భావించి పాత్రికేయుల సమక్షంలో వినతి పత్రం సమర్పిస్తున్నానన్నారు. రూ.15,వేలు పెన్షన్ మంజూరు కానీ ఎడల మరణమే శరణమన్నారు.

గో బ్యాక్ చంద్రబాబు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం, నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని నిరసన వ్యక్తం చేస్తూ గో బ్యాక్ ముఖ్యమంత్రి అని పిఎస్యు. రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి సాకే పోతులయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ విద్యను నిర్వీరం చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను కాపాడడమే ధ్యేయంగా నూతనంగా ప్రభుత్వము సర్కులర్ తీసుకొని వచ్చి ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ఇతరులు ఎవరు పాఠశాలలోకి అనుమతి లేదు అని ఒక నిబంధనను పెట్టి విద్యార్థి సంఘాలను ప్రజాసంఘాలను అనిచివేసేటువంటి ధోరణలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని మండిపడ్డారు.వీటిని ఖండిస్తూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే ఏదైతే పాఠశాలల్లోకి ఇతరులు వెళ్ళకూడదు అనేటువంటి సర్కులర్ తీసుకొచ్చారు అని తెలిపారు. వాటిని ఉపసంహరించుకోవాలి విద్య పేరుతో వ్యాపారం చేస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల డెవలప్మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి అని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనేటువంటి ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తా ఉంది వీటిని పి ఎస్‌యుఎఐఎస్ బి విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండించారు. ఈ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల నిజమైన విశ్వాసం చిత్తశుద్ధి ఉంటే కార్పొరేట్ కళాశాలలో కార్పొరేట్ వ్యక్తులకు సంబంధించినటువంటి మెడికల్ కళాశాలను అప్పగిస్తున్నారు అని తెలిపారు. ఇలాంటి ధోరణి ఉపసంహరించుకోవాలి లేని పక్షాన ఈనెల 10వ తేదీన అనంతపురంకి వస్తున్నటువంటి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులను రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేను అనంతపురంలో జరగబోయేటువంటి సభలో విద్యార్థి సంఘం నాయకులుగా నల్ల కండువాలతో నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నందకిషోర్, ఉమా కాంత్ రెడ్డి, గుణవరం, ఏ ఎస్ బి నాయకులు మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-శింగనమల: జిల్లా కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనే నినాదంతో గొప్ప బహిరంగ సభను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవరావు టీడీపీ జాతీయ కార్యదర్శి ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర మంత్రులు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, రాష్ట్ర కూటమి ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని, యువత మహిళా మణులు రైతులు శ్రామికులు కర్షకులు అందరూ హాజరై సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు.

పంటల ఈ క్రాపింగ్‌లో బాధ్యతగా పనిచేయండి

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రస్తుతం పంట పొలాల్లో రైతన్నలు సాగు చేస్తున్న పంటను ఈ క్రాపింగ్ నమోదులో బాధ్యతగా పనిచేసే రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ సూచించారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని కల్లూరు రైతు సేవ కేంద్రంలో పంపిణీ చేస్తున్న యూరియా సరఫరాని తాసిల్దార్ సౌజన్య లక్ష్మి వ్యవసాయ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్వయంగా రైతులతో మాట్లాడి అందాల్సిన సహాయ సహకారాల గురించి తెలుసుకున్నారు. క్రాప్ బుకింగ్లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే వాటిని సరిచూసుకొని సాగుచేసిన ప్రతి రైతుకు నమోదు అవకాశం కల్పించాలని తెలిపారు.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్

విశాలాంధ్ర-గుడిబండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుడిబండ లాయర్ శివకుమార్ ఇంటి ఆవరణంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అనంతపురం పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేయుచున్న సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాలతో టిడిపి, జనసేన బిజెపి నాయకులు టిడిపి కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జిలు బూత్ ఇన్చార్జిలు మండల అధ్యక్షులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా కూటమి నాయకులను కోరారు.

మొక్కజొన్న పంటను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని నాగలూరు రైతు సేవ కేంద్రం నందు సోమవారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సందర్శించి గ్రామంలో వేసినటువంటి మొక్కజొన్న పంటను వ్యవసాయ అధికారులతోనూ ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు అలాగే రైతులతో మాట్లాడుతూ రైతులు వాడుతున్నటువంటి యూరియా అందుబాటులో ఉందా లేదా యూరియా వల్ల కలిగే లాభాలు నష్టాలు గురించి తెలియజేశారు అలాగే ప్రభుత్వము సరఫరా చేస్తున్నటువంటి నానో యూరియా పంటలకు వేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చందన, తాసిల్దార్ స్వాతి, ఏ ఈ ఓ, రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

బహిరంగ సభ ఏర్పాట్లలో మండల నాయకులు

విశాలాంధ్ర - అగళి : అనంతపురం పట్టణంలో రేపు జరిగే కూటమి నాయకుల సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఏర్పట్ల కార్యక్రమంలో అగళి మండల నాయకులు పాల్గొన్నారు. భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతున్న నేపథ్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొని భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నివాసంలో మంత్రులు ఎమ్మెల్యేలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి వివిధ కార్పోరేషన్ చైర్మన్ నాయకులతో కలిసి సభకు ప్రజలు ఏ విధంగా తరలించాలి ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం నుంచి రాష్ట్ర వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జడ్పీటీసీ ఉమేష్,ఎంపీపీ రేణుక కామరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కన్నా,కన్వీనర్లు నాగరాజు, తిప్పేస్వామి, నాగరాజు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకేంచుయాదవ్ క్లస్టర్ కో కన్వీనర్ శివన్న ఆర్ టిఎస్ కో ఆర్డినేటర్ రామక్రిష్ణ నాయకులు రాజగోపాల్, కౌన్సిలర్లు క్లస్టర్ ఇన్చార్జిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: కేంద్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వమే కనుక విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ చొరవ తీసుకుని సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి జూనియర్ లెక్చరర్ పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోణంకి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికలు మరియు బాలుర ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో బుచ్చయ్య గారి పల్లి,సిద్ధరాంపురం చంద్రాయునిపల్లి, లింగప్ప గారి పల్లి ప్రాథమిక పాఠశాలల్లో సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని అలాగే మహిళా ఉపాధ్యాయులకి చైల్డ్ కేర్ లీవును సాధారణ సెలవు మాదిరి ఉపయోగించే అవకాశం కల్పించాలని దీనిద్వారా పిల్లలకి కూడా మహిళా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి సిలబస్ను త్వరిత గతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సోషల్ ,బయాలజీ సిలబస్ భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టియు జిల్లా కార్యదర్శి రవిచంద్ర మండల అధ్యక్షుడు శంకర్ నారాయణ జిల్లా కౌన్సిలర్స్ హనుమంతు,జయప్రకాష్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు

నేడే సహకార సంఘం అధ్యక్షుని ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-కొత్త చెరువు: కొత్తచెరువు ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల సమావేశానికి మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని. కన్వీనర్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, గారితో పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,గారు ముఖ్య అతిథిగా హాజరవుతారు. కూటమి పార్టీల నాయకులతో కలసి కొత్తచెరువు మార్కెట్ యార్డ్ లో జరిగే సింగిల్ విండో పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీల జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆరోగ్య రక్ష – ప్రతి కుటుంబానికి భరోసా

విశాలాంధ్ర-ముదిగుబ్బ: రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం 25 లక్షల ఆరోగ్య రక్ష పాలసీ అని టిడిపి సీనియర్ నాయకులు చినగాని నరసింహ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ అర్హత రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు 3,257 రకాల చికిత్సలు, శస్త్రచికిత్సలు, మందులు కవరేజ్ ఆరు గంటల్లోపే చికిత్స అనుమతి, పారదర్శకతకు క్యూఆర్ కోడ్లు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు. ‘ఈ భీమా వల్ల ఎటువంటి పెద్ద వ్యాధి వచ్చినా కుటుంబాలు అప్పుల బారిన పడకుండా రక్షణ పొందుతాయి. భావితరాలకు కూడా ఉపయోగపడే కార్యక్రమం ఇది” అని చిన్నగాని నరసింహ యాదవ్ అన్నారు.

వడ్డే ఓబన్న విగ్రహానికి విరాళం

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు వడ్డే ఓబన్న విగ్రహం స్థాపిస్తున్న సందర్భంగా విగ్రహ నిర్మాణానికి టిడిపి సీనియర్ నాయకుడు సానేవారి పల్లి రాజారెడ్డి పదివేల రూపాయల విరాళం అందజేశారు. మండలంలోని నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ ప్రజలలో గుర్తింపును పొందారు. కరోనా కష్టకాలంలో మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, నిరుపేదలకు నెలల తరబడి సొంత ఖర్చుతో భోజన సదుపాయాన్ని కల్పించి ప్రజలలో గుర్తింపు స్థానాన్ని పొందారు.

వృక్షశాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని స్థానిక ఆవినకుంట గ్రామంలో గల కస్తూరిబా గాంధీ పాఠశాలలో యందు వృక్షశాస్త్రం అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కె.పరిమళ ఆరు నెలలు మెటలిటీ సెలవులో ఉన్నందున ఆమె స్థానంలో ఆరు నెలలు వృక్ష శాస్త్రం బోధించుటకు అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానించినట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి.దేవరాజు తెలిపారు. ఈ దరఖాస్తుకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు.పీజీ ,బిఈడి పూర్తి చేసిన వారై ఉండాలన్నారు.ఆసక్తి గల వారు సమీపంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చివరి తేది 12-09-2025 లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

విశాలాంధ్ర - నల్లమాడ: మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 59వ అంతర్జాతీయ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా నోడల్ ఆఫీసర్ ఈ జనార్ధన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలకు అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. రెడ్డిపల్లి గ్రామానికి కేటాయించిన 1907 మంది నిరక్షరాశులను అక్షరాస్యులుగా చేయడానికి వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికా వేమ నారాయణ, సురేష్ బాబు, రాష్ట్ర యువ మోర్చానాయకులు శరత్ కుమార్ రెడ్డి. ప్రధానోపాధ్యాయులు జంషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడుకి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టూరు నందు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన. నాగార్జునుడుని, సోమవారం జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,బోధనేతర సిబ్బంది ,మరియు మండల ఫిజికల్ డైరెక్టర్స్ ఘనంగా సన్మానించారు .పిడి రామకృష్ణ ,కృష్ణవేణి, ప్రభాకర్, నాగ భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున తరలి రండి : మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-రొద్దం: రొద్దం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యలయంను ప్రారంభించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు రాజు.అనంతరం రొద్దం మండల కూటమి నాయకులతో సమీక్షించి ఈనెల 10వ తేదీన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి అనంతపురంకు విచ్చేయుచున్న శ్రీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-గుడిబండ: మండలం పరిధిలోని చిగతుర్పి గ్రామంలోని రైతులకు రసాయన ఎరువులు వినియోగంపై మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు సేవ కేంద్రాలలో రైతు సేవ కేంద్రం అధికారి తన పరిధిలో ఉన్న రైతులందరికి పంటల వారీగా రసాయన ఎరువులు వాడకం పైన అదేవిధంగా యూరియా వాడకంపైన అవగాహన కల్పించడం అలాగే నానో యూరియాను వాడాల్సిందిగా రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వీరనరేష్,రైతు సేవ కేంద్రం అధికారి నాగేష్,చిగతుర్పి గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

బిఎస్ఎఫ్ జవాన్ వర్ధంతిని సందర్భంగా అన్నదానం, దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎంపీ ఆర్ డ్యామ్ కు చెందిన బిఎస్ఎఫ్ వీర జవాన్ నారాయణస్వామి 2023సంవత్సరంలో వెస్ట్ బెంగాలలో వీధుల్లో ఉన్న సమయంలో రైఫిల్ మిస్ఫైర్ కావడంతో మృతి చెందాడు. ఆయన రెండవ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు సోమవారం ఉరవకొండ పట్టణంలో ఉన్న అనాధ ఆశ్రమం, వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వృద్ధులకు అనాధలకు దుస్తులు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విష జ్వరాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి : తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు శ్రీనివాసులు రామకృష్ణ తాడిపత్రి సబ్ యూనిట్ లో గల మేల్ అసిస్టెంట్ సోమవారం విష జ్వరాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తప్పక పరీక్షలు చేయాలని సూచించారు.

భూమి సామర్థ్యం మేర యూరియా వాడాలని

విశాలాంధ్ర-బొమ్మనహాల్: రైతులు సాగు భూమి సామర్థ్యం మేర యూరియా వాడాలని వ్యవసాయాధికారి సాయి కుమార్ అన్నారు. సోమవారం బొమ్మనహళ్ తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఎరువులు వాడకంపై పోస్టర్లు విడుదల చేశారు. రైతులలో ఉండే అపోహలు తీసివేయటానికి యూరియా పంపిణి సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. తహసీల్దార్ మునివేలు మాట్లాడుతూ యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టామన్నారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పౌర సరఫరాల పంపిణీలో ప్రభుత్వం వినూత్నంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయబోతున్నట్లు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిఎస్‌డీటీ సుబ్బలక్ష్మి తెలిపారు. నూతనంగా వచ్చే కార్డులలో క్యూఆర్ కోడ్ అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్డుల ముఖ్య ఉద్దేశం దొంగ రేషన్ కార్డులు, డబల్ కార్డులు ఏరివేయడమని తెలిపారు. క్యూఆర్ కోడ్ ఉండడం వల్ల భవిష్యత్తులో వేలిముద్రలు సరిపోని వారికి, ముసలితనంతో ఐ స్కానింగ్ సరిపోని వారికి పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్డులు తీసుకొచ్చిందని తెలిపారు.

జూనియర్ లైన్‌మెన్ నియమించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చాబాల గ్రామ పంచాయతీకి జూనియర్ లైన్మెన్ నియమించాలని గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ సోమవారం వజ్రకరూరు తాసిల్దార్ నరేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జూనియర్ లైన్మెన్ లేకపోవడం వల్ల గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖలోని ఉన్నతాధికారుల స్పందించి గ్రామానికి జూనియర్ లైన్మెన్ ఏర్పాటు చేయాలన్నారు. తాసిల్దార్ కూడా స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కరించాలన్నారు.

ఎన్ సీసీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: ఎన్ సీసీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా పొందవచ్చని ఎన్ సీసీ క్యాంపు కమాండెంట్ చైతన్య రెడ్డి అన్నారు. సోమవారం కర్నూల్ గ్రూపు ఆధ్వర్యంలో వన్ ఆంధ్ర మెడికల్ నిర్వహించిన కంబైల్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ 11ను కమాండెంట్ వైవికే చైతన్య రెడ్డి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ... ఎన్ సీసీ ద్వారా, ఉద్యోగంలో రిజర్వేషన్లు, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో సీట్లు లభిస్తాయన్నారు. ఎన్ సీసీ ద్వారా క్రమశిక్షణ, దేశానికి సేవ లాంటి,అలవర్చుకుంటారని తెలిపారు. ఈ క్యాంప్ అనంతపూర్ జిల్లా బ్రాహ్మణపల్లిలో ఈనెల 7నుండి 16 వరకు ఉంటుందని, కర్నూలు, అనంతపూర్, నంద్యాల, జిల్లా నుండి 400 మంది క్యాడేట్ లు పాల్గొంటున్నారని తెలిపారు. వీరికి ఉచిత భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో డ్రిల్లు, మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్ ,లోవీరికి శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు అడ్జుటెంట్, సుదీర్ ,ఎన్సిసి అధికారులు, అనిల్, గోవిందు గోవిందు, దేవమ్మ ,మరియు క్యాంప్ సూపర్డెంట్లు, పవన్ కుమార్, ప్రసాద్, పిఏ స్టాఫ్,అప్పారావు సుబ్బారెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

కొత్త కోర్సులు వైపు అడుగులు వేస్తేనే.. భవితకు పునాది

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: సాఫ్ట్వేర్ రంగంలో వస్తున్న పెను మార్పులు.. ఉద్యోగులను తొలగిస్తున్న తరుణంలో.. యువ ఇంజనీర్లుకు ఉద్యోగాలు వస్తాయా అన్న ధోరణి ఉన్న నేపథ్యంలో.. నైపుణ్యాలు, కొత్త కోర్సులు వైపు అడుగులు వేస్తేనే.. సరికొత్త ఉపాధి కల్పన, అత్యధిక ప్యాకేజీలు పొందేందుకు సదా అవకాశాన్ని పొందగలరని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్ .సుదర్శన్ రావు పేర్కొన్నారు. టెక్ కంపెనీలో ఉద్యోగుల కోత పై విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూలో వీసీ మాట్లాడుతూ..కంప్యూటర్ సైన్స్ చదువుతే సాఫ్ట్వేర్ ఇంజనీరు.. అన్న ధోరణి.. మారాలని.. పారిశ్రామిక రంగంలో అవకాశాల కల్పన.. దీటుగా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, ఐఓటి, మిషన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటర్, సైబర్ సెక్యూరిటీ మొదలగు కోర్సుల వైపు విద్యార్థులు అడుగులు వేసి పట్టు సాధిస్తేనే.. ఉజ్వల వికాసాన్ని కైవసం చేసుకోగలరు అన్నారు.

అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి దీపిక వేణురెడ్డి సూచనలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు బాసటగా ఈ నెల 9న జరగనున్న ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కార్యక్రమ పోస్టర్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించిన చిలమతూర్ మండలం వైసీపీ ముఖ్య నాయకులు ఈ సందర్భంగా కన్వీనర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 9న పెనుగొండలోని ఆర్డీవో కార్యాలయం వద్ద జరుగు అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యంగా రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. మండల మద్దిపి లక్ష్మీనారాయణ, దివాకర్ రెడ్డి,చిన్నప్పయ్య ఆయూబ్, ఎంపీటీసీ ఆదినారాయణప్ప, శంకర్ రెడ్డి, నైముల్ల,భాస్కర్ రెడ్డి, ఈశ్వర్, రియాజ్,వెంకటప్ప, శివ,ఆదర్శరెడ్డిలు పాల్గొన్నారు.